## ఘనంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్

**గుమ్మడిదల, జనవరి 25, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కానుకుంటగ్రామంలోని దళితవాడలో ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలమేరకు గుమ్మడిదలమండల బిజెపి అధ్యక్షుడు కావలి ఐలయ్య ఆధ్వర్యంలో "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఇందులోభాగంగా ఎస్సి,ఎస్టి,బిసిల ఇంటింటికీ వెళ్లి వారికి భారత రాజ్యాంగం గురించి వివరించి, అంబేద్కర్ కేంద్రక్యాబినెట్‌లో న్యాయశాఖమంత్రిగా పనిచేస్తున్నప్పుడు అప్పటిప్రభుత్వం రాజీనామాచేసిన సమాచారాన్ని, వివరించటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, గుమ్మడిదలమండల బిజెపి మాజీ అధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ముత్యాలుగౌడ్, బూత్ అధ్యక్షులు ఆకుల నాగరాజు, సోముల యాదగిరి, సాయిరాంరెడ్డి, సోమల సత్యనారాయణ, పుర్ర నాగరాజు, కృష్ణ, సంజీవ, తుజిల్‌పురం రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నవీన్‌కుమార్, ఆశీర్వాదం, శ్యామ్, కాలకంటి రమేష్ పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నర్సాపూర్‌లో సిఎం కప్ క్రికెట్ టోర్నమెంట్

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
ఈనెల26 అనగా ఆదివారం నర్సాపూర్‌పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సిఎంకప్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్నట్లు నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం క్రికెట్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, జిల్లాగ్రంథాలయాలసంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి, సోమన్నగారి లక్ష్మీరవీందర్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. సిఎంకప్ క్రికెట్‌పోటీలు ఉదయం 10గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలోపాల్గొని విజయవంతంచేయాలని నర్సాపూర్‌బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్‌లు కోరారు.

## వైభవంగా గోదారంగనాథస్వామి కళ్యాణోత్సవం



గోదారంగనాథస్వామి కళ్యాణోత్సవానికి హాజరైన రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సతీమణి పద్మినీ దామోదర్

**జోగిపేట, జనవరి 25, ప్రభాతవార్త:**
అందోలులోని రంగనాథస్వామి ఆలయంలో కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో శ్రీభూనీళాసమేత గోదారంగనాథ స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని అందంగా పూలమాలలతో అలంకరించారు. అంతేకాకుండా స్వామివిగ్రహాలకు ప్రత్యేకాలంకరణ చేశారు. వేదపండితుల సమక్షంలో ఉదయం 11.30గంటలకు గోదారంగనాథస్వామి వార్ల కళ్యాణమహోత్సవం కన్నులపండుగగాచేపట్టారు. ఈకళ్యాణోత్సవానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సతీమణి పద్మినీదామోదర్ హాజరై పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అందోలుకు చెందిన గ్రామస్థులతోపాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టికృషితో ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్‌పూర్
-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
మున్సిపల్ పాలకవర్గం నిరంతరకృషి, ప్రజలభాగస్వామ్యంతో అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్‌పూర్‌గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదుసంవత్సరాలకాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. దశాబ్దకాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకుసైతం శాశ్వతపరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు. పదవులు ఉన్నా, లేకపోయినా ప్రజలసమస్యల పరిష్కారానికి కృషిచేస్తే సమయంవచ్చినప్పుడు ప్రజలు మళ్లీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీనిచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహగౌడ్, అమీన్‌పూర్ మాజీ ఎంపిపి దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు
-పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్ధిపేట, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:**
విధి నిర్వహణలో పోలీసులు అలసత్వం వహించవద్దని, ప్రజలకు పోలీసులపై ఇంకా నమ్మకం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కోర్టుడ్యూటీ అధికారులతోపాటు (సిడివో)లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రైమ్, ఉమెన్, ఎస్సి, ఎస్టి పోక్సో, మర్డర్, రాబరీ కేసులలో నిందితులకు శిక్షలశాతం పెంచేలా సాక్షులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన విచారణ చేయాలని వివరించారు. సాక్షులు షెడ్యూల్‌ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరయ్యేలా చూడాలని, కోర్టు కానిస్టేబుళ్లు యూనిఫాం వేసుకుని కోర్టుకు వెళ్లాలన్నారు. నేరస్తులకు కోర్టులో శిక్షలు పడితేనే నేరాలు తగ్గుముఖం పడతాయని, నేరస్తులలో మార్పువచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచడం మనందరి బాధ్యత అని వారికి గుర్తుచేశారు. కోర్టు అధికారులు నీతినిజాయతీలతో పనిచేయాలని, ప్రతి ఒక్క అధికారి కూడా నూతనచట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ నరసింహారావు, సిసిఆర్బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్‌పెక్టర్ ఎర్రల కిరణ్, శ్రీధర్, శ్రీధర్‌గౌడ్‌తోపాటు కోర్టుడ్యూటీ నిర్వహించే అధికారులు పాల్గొన్నారు.

## సాయుధరైతాంగ ప్రాణత్యాగాల సాక్షిగా పోరాటాలు
-సిపిఎం మెదక్‌జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.మల్లేశం



రంగంపేటలో అమరవీరుల జ్యోతియాత్ర దృశ్యం

**కొల్చారం, జనవరి 25, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యల పరిష్కారానికై సాయుధరైతాంగ పోరాటాలుచేసిన అమరులసాక్షిగా నేడు సిపిఎం పేదప్రజలపక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఎం మెదక్‌జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.మల్లేశం అన్నారు. శనివారం తెలంగాణరాష్ట్ర సిపిఎం 4వమహాసభల సందర్భంగా మెదక్‌జిల్లాలోని కామ్రేడ్ కేవల్‌కిషన్ పొలంపల్లి సమాధివద్ద ప్రారంభమైన జ్యోతియాత్ర కొల్చారం మండలం రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి మీదుగా రంగంపేటకు చేరుకుంది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.మల్లేశం మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

-అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహారభద్రత (రేషన్‌కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రతిమండలంలో ఒకగ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమపథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రసచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎ.శాంతి కుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాల అమలుకోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ రాహుల్‌రాజ్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తాహసీల్దార్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమపథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రతించి వారిసూచనమేరకు ఒకగ్రామంచొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లుచేయాలని అన్నారు. ఎలాంటితప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరువంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటిగంటకు సంక్షేమపథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కోపథకానికిగాను ప్రత్యేకంగా ఒక్కోబృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తూ సంక్షేమపథకాల అమలుకు ప్రారంభోత్సవకార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణచేయాలని ఆదేశించారు. జాబితాలో నూటికినూరు శాతం అర్హులుమాత్రమే ఉండేలా సరిచూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయాపథకాల కింద అర్హులపేర్లను జాబితాలోచేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికికూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలద్వారా తప్పనిసరిగా లబ్ది చేకూరేలా చొరవచూపాలన్నారు. అదేసమయంలో అనర్హులకు అవకాశంలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటివిమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులకు సంక్షేమపథకాలద్వారా లబ్దిచేకూరేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపుకలెక్టర్ నగేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-విద్యావంతులే సైబర్ నేరాలకు గురవుతున్నారు
-మైనర్‌లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు
-మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు
-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**అమీన్‌పూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
సైబర్‌నేరాలగురించి అవగాన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత ఫోన్‌నెంబర్‌లనుండి కాల్స్‌చేసి పోలీస్ అధికారులమని అంటే నమ్మవద్దని, సైబర్‌క్రైమ్స్, మాదకద్రవ్యాలనిర్మూలన, ట్రాఫిక్‌రూల్స్‌పై అమీన్‌పూర్ పట్టణ యువతకు, వివిధపాఠశాలలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు పటాన్‌చెరు సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్‌నేరాలు అనేవి ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య అని, సైబర్‌నేరాలనుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకుపోయి సైబర్‌నేరగాళ్ల పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్‌నేరాలు అధికంగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంటున్నాయని, సైబర్‌నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్‌మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్‌వంటి ఆన్‌లైన్ మోసాలపట్ల అవగాహ కలిగి ఉండాలని అన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్ట్ అనిచేసే కాల్స్‌ను నమ్మరాదని, అనుమానిత ఫోన్‌నెంబర్‌ల నుండి కాల్స్‌వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని, లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక ప్రజల బలహీనతే సైబర్‌నేరగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్‌మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్‌మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. ఎవరైనా సైబర్‌నేరాలకు గురి అయినట్లయితే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930కు కాల్ చేసి గానీ, యన్.సి.ఆర్.బి. (సైబర్ క్రైమ్.జీవో.ఇన్) పోర్టల్‌నందు కంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.





మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రూపేష్

**మత్తుతో యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..**
మాదకద్రవ్యాలు దుర్వినియోగం గురించి మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత జీవితాలను పాడుచేసుకుంటున్నారని, మాదకద్రవ్యాల వినియోగంపై నిషేధం జరిగిందని గుర్తించాలన్నారు.
గంజాయి అక్రమ రవాణా, అమ్మకం, సేవించినవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మాదకద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లయితే అలాంటివారిపై కేసు నమోదుచేసి, విద్యాసంస్థలనుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఓలక్ష్యం పెట్టుకుని చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని కోరారు. డ్రగ్‌ఫ్రీ జిల్లాగా మార్చడంలో జిల్లాపోలీసులకు సహకరించాలని విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు.

**ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి...**
ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కార్‌డ్రైవ్ చేసేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలని, మైనర్‌లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. 18సంవత్సరాలు నిండినవారు డ్రైవింగ్‌లైసెన్స్ తీసుకోవాలని, వాహనాలునడుపుతూ ఫోన్ మాట్లాడరాదని, పరిమితవేగంలో నడపాలని సూచించారు.
కార్యక్రమంలో పటాన్‌చెరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ ఇన్స్‌పెక్టర్ పి.నరేష్, బొల్లారం ఇన్స్‌పెక్టర్ రవీందర్‌రెడ్డి, ట్రాఫిక్‌ఇన్స్‌పెక్టర్ లాలూనాయక్, వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు, అమీన్‌పూర్ పట్టణయువత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశంలో బడ్జెట్ రభస



ఇందిరమ్మ కమిటీలపై అధికారులను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త:**
సంగారెడ్డి మున్సిపాలిటీ సమావేశం శనివారం వాడీవేడిగా జరిగింది. బడ్జెట్ ఆమోదం కొరకు నిర్వహించిన ప్రత్యేక సమావేశం మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న పలువురు సభ్యులు బడ్జెట్, ఎజెండా అంశాల్లోని విషయాలపై అభ్యంతరాలను వ్యక్తంచేశారు. పదవీకాలం చివరిరోజున సమావేశం పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని పలువురు సభ్యులు ప్రశ్నించారు. సంగారెడ్డిపట్టణంలో ఏర్పాటుచేస్తున్న ఫ్లెక్సీల నిర్వహణపై కూడా వాదోపవాదాలు జరిగాయి. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఫ్లెక్సీలు ఇష్టానుసారంగా ఏర్పాటుచేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు ఒకస్థలం అంటూ నిర్ణయిస్తామని కమిషనర్ సభ్యులకు బదులిచ్చారు. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై కూడా సభ్యులు, అధికారుల మధ్యన వాగ్వివాదం జరిగింది. టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎంపార్టీల సభ్యులు ఉన్న వార్డులలో మాత్రమే ఇందిరమ్మ కమిటీ సభ్యులపేర్లు ఇష్టానుసారంగా చేర్చారని ఆరోపించారు. 20కోట్లనిధులకు టెండర్లువేసి అగ్రిమెంట్లు చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో 20కోట్లు ల్యాప్స్ అయ్యాయని కౌన్సిలర్ రామప్ప ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలుచేశారనే విషయంపై టిఆర్ఎస్, బిజెపి సభ్యులకు, కాంగ్రెస్ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. కమిషనర్ చౌహాన్ డిఇ ఇంతియాజ్‌లు జోక్యం చేసుకొని ఇరువురు పార్టీసభ్యులకు నచ్చచెప్పారు. ప్రతిపాదించిన బడ్జెట్‌ను ఆమోదం చేయడంతోపాటు ఎజెండాలోని పలుఅంశాలపై చర్చించారు.

## ఘనపూర్ ఆయకట్టుకు సింగూరు జలాలు



ఘనపూర్ ఆయకట్టుకు సింగూరు జలాలు వదులిన దృశ్యం

**పుల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:**
యాసంగి సీజన్‌కు సంబంధించి వరిపంటల సాగుకు ఘనపూర్ ఆయకట్టుకు సింగూరు ప్రాజెక్టు నుంచి రెండవవిడత 0.35 టిఎంసిల జలాలను విడుదల చేసేందుకు ప్రభుత్వం ఉత్వర్వులు జారీచేసింది. ఘనపూర్ ఆయకట్టుకింద రైతులు వరిపంటను సాగుచేసుకునేందుకు అవసరమైన జలాలను సింగూరుప్రాజెక్టు నుంచి శనివారం అధికారులు నీటిని విడుదలచేశారు. ప్రాజెక్టుకు దిగువనున్న మంజీర రిజర్వాయర్‌కు ముందుగా జలాలను విడుదలచేయనున్నారు. ప్రాజెక్టుకు ఎడమవైపున నిర్మించిన జలవిద్యుత్‌కేంద్రంలో 75 మెగావాట్ల సామర్థ్యంగల రెండుటర్బైన్ల ద్వారా 0.35టిఎంసిల జలాలు విడుదలచేశారు. జెన్‌కో ద్వారా అవుట్‌ఫ్లో 2842క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నాయి. 0.35 టిఎంసిల జలాల విడుదల పూర్తికాగానే జలవిద్యుత్ గేట్లద్వారా నీటివిడుదలను నిలిపివేస్తామని ప్రాజెక్టు డిఈఈ నాగరాజు, ఏఈఈ మహిపాల్‌రెడ్డిలు తెలిపారు. యాసంగి సీజన్ వరిపంట కోతకువచ్చేంతవరకు విడతలవారీగా నీటివిడుదల చేయనున్నారు. నీటి విడుదల దృష్ట్యా మంజీరానది పరివాహక ప్రాంతానికి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుల్‌కల్, చౌటకూరు తహసీల్దార్ కృష్ణ, మన్నె కిరణ్‌కుమార్‌లు ప్రజలకు, పశువులకాపర్లకు, మత్స్యకారులకు సూచించారు.

# సాంస్కృతిక మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణ

**సిద్ధిపేట, జనవరి 25, ప్రభాతవార్తప్రతినిధి:**
సాంస్కృతిక మహాప్రదర్శనను విజయవంతంచేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఓఫంక్షన్‌హాల్‌లో మాదిగ సాంస్కృతిక మహాప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ లక్షల డప్పుల వేల గొంతుల సిద్ధిపేట, మెదక్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సిఎం ఎస్సీవర్గీకరణకు అనుకూలంగా ఉన్నాడని, కాంగ్రెస్‌పార్టీలో మాలల ఒత్తిడికి తలొగ్గి ఆలస్యం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి, తెలంగాణ ఉద్యమానికి సారూప్యత ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును అడ్డుకునేందుకు నాడు ఆంధ్రనాయకుడు లగడపాటి పోషించినపాత్రను వెంకటస్వామికుటుంబం పోషిస్తుందని ఆరోపించారు. మాలస్వార్థపరుల అడ్డంకులుమినహా సుప్రీంకోర్టుమొదలు సబ్బండవర్గాలు, ఎస్సీల్లో 57కులాలు ఎస్సీవర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయన్నారు. ప్రస్తుతం ఎస్సీవర్గీకరణ అమలుకాకపోతే మళ్లీ అమలయ్యే అవకాశం లేదని తెలిపారు. జాతిబిడ్డల భవిష్యత్‌కోసం మాదిగ,మాల ఇతర కులాల ఆకాంక్షలను ప్రపంచానికి వినిపించేందుకు ప్రతి ఒక్కరు డప్పు, జానవేసుకుని ఫిబ్రవరి7న హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. బిసి ఉద్యమనాయకుడు ఆర్ క్రిష్టయ్యపై అపారగౌరవం ఉందని, కాని పదేళ్లలో నాలుగుకండువాలు మార్చాడని తాను30ఏళ్లుగా పదవులు ఆశించకుండా జాతిబిడ్డల ప్రయోజనాలే ధ్యేయంగా ఉద్యమాన్ని నడిపిస్తున్నానని తెలిపారు. అంతకుముందు సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బాబుజగ్జీవన్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు,



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా బోర్ వేయించినట్లు ఆవార్డ్‌కౌన్సిలర్ తంగేడిపల్లి సరిత ఆంజనేయులుగౌడ్ తెలిపారు. శనివారం 14వవార్డులో కొత్తగా బోర్ వేయించడం జరిగింది. కౌన్సిలర్ సరిత ఆంజనేయులు మాట్లాడుతూ 14వవార్డులో నీటిసమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గుడివద్ద బోర్ వేయించడంతో ప్రజలకు నీటిసమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండి నహీముద్దీన్, కౌన్సిలర్ పంబల్ల లలితా బిక్షపతి, 8వవార్డు కౌన్సిలర్ పంబల్ల రామచందర్, నాయకులు మహమ్మద్, షరీఫ్, మోహిన్, నవీన్‌గౌడ్, సంతోష్, రవి, నాగరాజు పాల్గొన్నారు.



నూతనంగా బోర్‌వేయిస్తున్న వార్డు కౌన్సిలర్ సరితా ఆంజనేయులుగౌడ్

## ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి



విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**చేర్యాల,జనవరి 25,ప్రభాతవార్త** :ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని బీజేపి మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు తెలిపారు.శనివారం జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి ఆదేశాల మేరకు బీజేపి మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు,పట్టణాధ్యక్షులు మన్నె సత్యవర్ధన్‌లు సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీవింధ్య ఒకేషనల్ కళాశాలలోని విద్యార్థులకు అంబేద్కర్ ఆశయాల,సేవల గూర్చి తెలియజేశారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యాక్షులు బూరుగు సురేష్‌గౌడ్,ఉమా సురేష్‌రెడ్డి,నర్ర మహేందర్‌రెడ్డి,రామదాసు,ముచ్చంతల సిద్దారెడ్డి,లక్ష్మిపతి,బోయిన అనిల్, వినయ్, గోపాల్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, మనీష్ ,సత్యనారాయణ,వెంకటేశం,మనీష్,తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి



తహసీల్దార్‌కార్యాలయంలో యశోధను సన్మానిస్తున్న తహసీల్దార్

**చిన్నశంకరంపేట,జనవరి 25,ప్రభాతవార్త:**
ధరణిలో నమోదైన దరఖాస్తులు,భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మండల తహసీల్దార్ మన్నన్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ కార్పోరేషన్ ద్వారా నిరుపేదలైన ఎస్సీలకు మూడు ఎకరాల భూమిని అందించగా, మండలంలోని సూరారంకు చెందిన బాలమ్మ 3ఎకరాల పట్టా భూమిని పొందింది. ధరణి పోర్టల్‌లో మాత్రం 2 ఎకరాల 31.5 గుంటల భూమి మాత్రమె పట్టా పాస్ పుస్తకంలో నమోదైంది. మిగిలిన 8.5 గుంటల భూమి అదే గ్రామానికి చెందిన యశోద పెరుపై నమోదైంది. 2014లో ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా అందించిన భూములను నిశేదిత జాబితాలో చేర్చమని ఆదేశాలు ఇవ్వగా, యశోద పేరుపై ఉన్న భూమిని అసలు పట్టాదారు బాలమ్మకు బదిలి చేయాలని అధికారులు చాలా సార్లు గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెకు సూచించారు. అధికారులు ఎవరికి మీ భూ పట్టాలను బదిలీ చేసే అవకాశం లేదని, మిరు వచ్చి భూమిని బదిలి చేయాలని కోరారు. యశోద ధరణిలో స్లాట్‌ను బుక్ చేసుకొని అసలు బాధితురాలు బాలమ్మకు భూమిని బదిలీ చేసింది. ఈ మేరకు తహసీల్దార్ మన్నన్ యశోను సన్మానించారు.

## ఫొటోగ్రాఫర్‌ల సంఘం మండలాధ్యక్షునిగా స్వామి



చిన్నశంకరంపేట మండల ఫొటోగ్రఫీ నూతన కార్యవర్గం

**చిన్నశంకరంపేట,జనవరి 25,ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండల ఫొటో మరియు విడియో గ్రాఫర్ నూతన కార్యవర్గ ఎన్నికలను పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఫోటో గ్రఫీ సంఘం నూతన మండలాధ్యక్షునిగా నిద్రబోయిన స్వామి, ఉపాధ్యక్షునిగా దయాకర్, ప్రధాన కార్యదర్శిగా మల్లేషం, కోశాధికారిగా సిద్దిరాములు, దాత్రిక నాగరాజులను ఎన్నుకున్నారు.

## అంత్యంత విలువైనది ఓటు హక్కు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,జనవరి 25,ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని తహసీల్దార్ మన్నన్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నశంకరంపేట పట్టణంలోని పుర వీధుల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మన్నన్ పాల్గోని ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్, వేణుమాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వనరుల కేంద్రానికి కుర్చీల బహుకరణ



**సిర్గాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని మండల వనరుల కేంద్రానికి టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం శనివారం 20 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి బాలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టిస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె అశోక్, బి సాయిలు, రాష్ట్ర కార్యదర్శి జ్ఞానామంజూరి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతి కిషన్, కాత్రోత్ దన్ను, ఉపాధ్యక్షురాలు కౌసల్యదేవి, కోశాధికారి స్వప్నరెడ్డి, కార్యదర్శులు సూర్యనారాయణ, కృష్ణమూర్తి, వినోద, శ్రీదేవి, శ్రీనివాస్, అర్జున్, యుటిఎఫ్ సభ్యులు నరేష్, సుల్తానుపూర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డివో కార్యా లయంలో నిర్వహించిన 15వ ఓటరు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు దినోత్సవం పురస్కరించుకుని వివిధ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు, గ్రామస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బిఎల్‌వోలకు,నిర్వహణకు కృషి చేసిన సిబ్బందికి ప్రశాంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఆర్డివో సదానందం,స్పషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్యుయేషన్)గీత.తహాశీల్దారు వెంకటేష్, సలీం, మున్సిపల కమీషనర్అశ్రీత్‌కుమార్,డిగ్రికళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**సమీకృత జిల్లా కార్యాలయంలో...**
జాతీయ 15వ ఓటర్ల దినోత్సవ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయ వేడుకల్లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ విడుదల చేసిన వీడియో ప్రొజెక్టర్ ద్వారా వీక్షించారు.అనంతరం ఓటు యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.భాస్కర్‌రావు ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ప్రతిజ్ఞను చదువుతూ కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు విలువ మరియు ప్రజాస్వామ్యంలో యువత పాత్రపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆఫీసర్ జి.భాగ్యలక్ష్మి, యూనిట్-2 ఆఫీసర్ ఎస్.రాధారాణిలు విద్యార్థినిలకు జమిలి ఎన్నికలపై వ్యాసరచన, ఓటు ప్రాధాన్యతపై పోస్టర్ తయారీ తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులకు ఆన్‌లైన్‌లో నూతన ఓటరు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు

## విద్యార్థులకు యూనిఫాం అందజేసిన ఉపాధ్యాయులు



: విద్యార్థులకు యూనిఫాం అందజేసిన దృశ్యం

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):**
వర్గల్ మండల పరిధిలోని నాచారం గ్రామ ప్రైమరీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠశాలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ యూనిఫాం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల మంచిగా చదువుకొని భవిష్యత్తులో రాణించాలన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న రాచమల్ల ఉపేందర్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 25 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ఇరమైన త్రిష అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక మొత్తంలో ఖర్చు కావడంతో కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టించారు. గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో మంజూరైన రూ.16,500 చెక్కును శనివారం రాచమల్ల ఉపేందర్‌రెడ్డి లబ్ధిదారు ఈరమైన త్రిషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## బీమా చెక్కు అందజేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):**
కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్ మండలం మీనాజిపేట గ్రామానికి చెందిన నీల యాదగిరి ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును శనివారం యాదగిరి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు.

ఇప్పటి వరకు 381 మృతుల కుటుంబాలకు రూ.7.62 కోట్ల బీమా సొమ్మును బిఆర్ఎస్ పార్టీ నుండి అందించినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం కల్పించిన ప్రమాద బీమా సౌకర్యం దేశంలో ఏ పార్టీ కూడా కల్పించలేదన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, నాయకులు కుమార్‌యాదవ్, నగేష్, రవిరెడ్డి, నాగరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం నేతలు

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):**
గీతా కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని గౌడ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పూదరి రాజుగౌడ్, రాష్ట్ర నాయకులు చంద్రం దుర్గాగౌడ్, గుర్రం దేవేందర్‌గౌడ్‌లు గౌడ సంఘం సభ్యులతో కలిసి శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అనంతరం మంత్రుల చేతులమీదుగా గౌడ జన హక్కుల పోరాట సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తుంది

### సిపిఎం నాయకులు బివి రాఘవులు



సమావేశంలో మాట్లాడుతున్న బీవీ రాఘవులు

**సంగారెడ్డి బ్యూరో జనవరి 25 ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు. శనివారం సంగారెడ్డి లో ప్రారంభమైన రాష్ట్ర నాల్గవ మహాసభల కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ హక్కుల గురించి పోరాటం చేస్తే కేసులు, జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. సిపిఎం పార్టీ కార్మికులు కర్షకులు పేదల గురించి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బడుగు బలహీన ప్రజల బతుకులు మారాలంటే సిపిఎం ఎర్రజెండా తోనే సాధ్యమని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక ఆదాని అంబానీ ఆస్తులు ఎలా పెరిగా యో వివరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర మాట్లాడుతూ బిజెపి దేశానికే కాదు రాష్ట్రానికి కూడా ప్రమాదకరమని అన్నారు.. బిజెపిది దుర్మార్గమైన సిద్ధాంతం అని అన్నారు. చిన్న అవకాశం దొరికిన దాన్ని, మత విద్వేషాలుగా రెచ్చగొడుతుందని అన్నారు. తప్పుడు సిద్ధాంతాలతో ప్రజలకు చెరువ కావడానికి బిజెపి ప్రయత్నిస్తుందని, ఆ ప్రయత్నాలను సిపిఎం అడ్డుకుంటుందని గుర్తు చేశారు. మతోన్మాద బిజెపిని తెలంగాణలో అడుగుపెట్టనియవ్వమని స్పష్టం చేశారు. బిజెపి పై పోరాటానికి తమతో కలిసి వచ్చే వారిని అందరిని కలుపుకొని ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి వ్యతిరేక పోరాటానికి మతోన్మాద వ్యతిరేక వేదికను ఏర్పాటు చేస్తామని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు జూలకంటి



సమావేశానికి హాజరైన వివిధ జిల్లాల నాయకులు

## మేడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మేడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**పటాన్ చెరు,జనవరి 25,ప్రభాతవార్త:**పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఎంఎన్ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో పార్కర్ మరియు మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ప్రాజెక్ట్ లో భాగంగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి హాజరైయ్యారు. జిల్లాలో ఎంఎన్ఆర్ హాస్పిటల్ వారితో కలిసి ఉచిత వైద్య శిబిరం అలాగే ఉచితంగా టెస్టులు నిర్వహించి మందులు మరియు అవసరం ఉన్న వారికి ఉచిత శాస్త్ర చికిత్స లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద మాట్లాడుతూ పేదలకు ఉచితంగా మెడ్వాన్ మరియు ఏంఎన్ఆర్ హాస్పిటల్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు,ఏంఎన్ఆర్ ప్రతినిధి సామెల్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా సరే మారుమూల గ్రామా లలో నిరుపేదలకు ఉచితంగా క్యాంపు నిర్వహిస్తామని ఆయన తెలియజే శారు. ఈ మెడికల్ క్యాంప్ లో దాదాపు 276 మంది ఓపి పరీక్షలు నిర్వహించగా 28 మందికి శాస్త్ర చికిత్స ని నిమిత్తం ఏంఎన్ఆర్ హాస్పిటల్ కి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ముజీబ్, హఫీజ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్



కంగ్టిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ సురేష్‌శెట్కార్

**కంగ్టి, జనవరి 25 ప్రభాతవార్త:**దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్ అన్నారు. మండల కేంద్రమైన కంగ్టిలో శుక్రవారం సాయంత్రం కందుల కొనుగోలు కేంద్రాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్, ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి చేతుల మీదుగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టు బాటు ధర చెల్లిస్తుందన్నారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధర రూ.7550 చెల్లిస్తుందన్నారు. రైతులు ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వంసూచించిన కొనుగోలు కేంద్రాల్లోను ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డి.మారుతిరెడ్డి, డైరెక్టరు కుపేందర్‌రెడ్డి, జిల్లా దిశ కమిటీ మెంబర్ ప్రకాస్ రాథోడ్, సిద్దేశ్వర ఆలయ చైర్మన్ దారం వెంకన్న, మాజీ జడ్పీటీసీ సభ్యులు రాథోడ్ సర్దార్, మహిపతి నాయక్, జాదవ్ జీవన్, మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం, మాజీ ఎంపీపీ దామ నాగన్న, కుర్తే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**కంగ్టి, జనవరి 25 ప్రభాతవార్త:**
కల్లుగీతకార్మికసంఘ క్యాలెండర్‌ను జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ చేతుల మీదుగా ప్రారంభించారు. నారాయణ ఖేడ్ పట్టణంలోఎంపీ నివాస గృహంలో శనివారం నాడు క్యాలెండర్‌ను ఆవిష్కరి ంచారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కెజీకెఎస్‌ఉపాధ్యక్షులు అంజాగౌడ్, జాతీయ బీసీ సంఘం రాష్ట్ర సెక్రటరీ రాజన్‌గౌడ్, నారాయణ ఖేడ్ పట్టణవాసులు మోహన్ గౌడ్, సుదర్శన్‌గౌడ్, అశోక్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు నర్సింహ గౌడ్, భూమాగౌడ్, జనార్ధన గౌడ్, సుభాష్‌గౌడ్, కంగ్టి మంల కెజీ కెఎస ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌గౌడ్, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సీజీఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 25 ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన రావుల కల్పన అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 5 వేల రూపాయలు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్రిక చారి, గుండగల్ల వెంకటేష్, లసంగల్ల యాదగిరి, రావుల మహేష్, రావుల నాగరాజు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BILE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 458 OF 2024**
**BETWEEN:-**
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by Its Foreman/Branch Manager.** ...Disputant
and
**MR. DHARAM SINGH & Others** ...OPPONENTS

1. Mr.Dharam Singh, S/o Mannu Naik, Dob:06/05/1983, W/as:S.G Teacher, Emp.code:1826537, U.P.S Pasha Mailaram, Patancheru (M), Sanga Reddy Dist-502319. R/o H.No:3-900039, Plot No:18/C, Backside Manjeera Hospital, Sri Nagar Colony, Pothi Reddy Pally 'x' Roads, Sanga Reddy-502001.
2. Mr.Arukala Narayana, S/o Arukala Pentanna, Dob:10/04/1984, W/as:S.G Teacher, Emp.Code:1837816, M.P.P.S, Cheela Pally Thanda, Jharasangam (M), Sanga Reddy Dist-502319. R/o:Plot No:27, R T C Colony, Pastapur, Zaheerabad, Sanga Reddy Dist-502219.
3. Mr.Sonnaila Ravi Kumar, S/o Sonnaila Manikappa, Dob:10/06/1971, W/as:SGT, M.P.P.S, Yelogi, Jharasangam (M), Sanga Reddy Dist-502319. R/o H.No:1-76, Bardipur (V), Jharasangam (M), Sanga Reddy Dist-502246.
4. Mr.Begari Jeevan Kumar, S/o Begari Narasappa, Dob:05/07/1975, W/as: School Asst (Physical Science), Z.P.H.S, Emp.Code:1832049, Sathwar, Zaheerabad (M), Sanga Reddy Dist-502319. R/o H.No:8-68/1, Plot No:67, Near Venkateswara Temple, Mahindra Colony, Pastapur, Zaheerabad, Sanga Reddy Dist-502201.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.8,20,385=00 (Rupees Eight Lakhs Twenty Thousand Three Hundred Eighty Five ) same is posted to 07-02-2025 to your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/- R.CHAKARDHAR ADVOCATE**
H.No:6-1-295/1, PADMARAO NAGAR SECUNDERABAD.

# నిజాంపేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపేట్‌లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు, యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ సేట్, మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ పందరి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాథోడ్, ప్రవీణ్, పిడి విఠల్ నాయక్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.



నిజాంపేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## న్యాల్‌కల్‌లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

**న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌భూపాల్ న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్ధలింగయ్య స్వామిలు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంతో సమాజానికి కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఓటర్ హక్కును నమోదు చేసుకున్న యువకులను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఎఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బి అశోక్ కుమార్, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఓటరు దినోత్సవం ర్యాలీ



:మనూర్‌లో ఓటర్ దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో శనివారం ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్క ఓటరు తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, ఆర్ఐ శంకర్‌రెడ్డి, రాఘురాం, ఖాజా మైనుద్దీన్, అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

### బిజెపి మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్

**న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రతి బూత్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జండాను ఆవిష్కరించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భారతీత జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాలు, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, గోదావరి అంజిరెడ్డిల సూచనల మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించనున్నామన్నారు. మండలంలోని ప్రతిబూత్‌లోగణతంత్ర దినోత్సవాన్నిఘనంగా జరుపు కోవాలని ఆయా బూత్ ఇంచార్జిలకు, పార్టీనాయకులు, కార్యకర్తలకు మల్లేష్ గంగ్వార్ సూచించారు.

## గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



గణతంత్ర దినోత్సవ వేడుకల సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:** ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే సభ ప్రాంగణాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి పరిశీలించారు. గణతంత్ర దినోత్సవవేడుకలను అంగరంగ వైభంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్, ఎంఈఓ మన్మధ్ కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, సొసైటీ చైర్మన్ సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ గుండేరావు పాటిల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరినాథ్ పాటిల్, నాయకులు రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## శివం పేట జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా వేదశ్రీ

**చౌటకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట



ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వేదశ్రీ

గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా వేదశ్రీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. 317 జిఓల భాగంగా వేదశ్రీ మెదక్ జిల్లా నుంచి స్పౌజ్ బదిలీలో భాగంగా ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా శివంపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించారు. పాఠశాలకు చేరుకున్న వేదశ్రీని పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి గవ్వలపల్లిలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గవ్వలపల్లి పంచాయతీ పరిధి అగ్రహారం గ్రామానికి చెందిన శంకర్ (39), ఉపాధి నిమిత్తం భాగ్యనగరంలో ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. రెండు రోజుల ముందు ఇంటి నుండి వెళ్లిన శంకర్ తిరిగి రాలేదు. గవ్వలపల్లి శివారులో ఉన్న చెరువులో గుర్తు తెలియని మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా శంకర్‌దే అని నిర్ధారించారు. ప్రమాదవశాత్తు శంకర్ చెరువులో పడి మృతి చెందాడని భార్య వరలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిపిఐ(ఎం) బహిరంగ సభకు మహేంద్ర కార్మికులు

**జహీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో శనివారం నిర్వహించే సిపిఐ(ఎం) బహిరంగ సభకు పట్టణ శివారులోని మహేంద్రా ఆండ్ మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సిపిఐ(ఎం)కు అనుకూలంగా నినాదాలు చేస్తూ కార్మికులు ఉత్సాహంగా సంగారెడ్డి పట్టణానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బయలెక్కారు.

## కళ్యాణలక్ష్మి చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బల్కంచెల్క తండాకు చెందిన జెంబ్లి భూమ్యికిశనివారంఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కును అందచేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడు తూకాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ,పేదలసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేదలకు అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాధాకిషన్, రమేష్ చౌహాన్, రఘుపతిరెడ్డి, ప్రవీణ్‌గౌడ్, కిష్టయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



కుప్పానగర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణి చేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హైద్రాబాద్ వీఎక్స్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల, స్పీస్ఐ బృంధం కళాశాల ప్రిన్సిపల్ సిడి నాయుడు, ప్రొఫెసర్ బేబి నాగిణి, కిరణ్మయిల ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణి చేశారు. 10వ తరగతిలో పరీక్షలకు హాజరయ్యే తీరుపై అవగాహన కల్పించి 10 తరువాత అందుకోవాల్సిన విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో పాత పంటల జాతరకు స్వాగతం



జంగార్‌బౌలి తండాలో పాత పంటల జాతరను స్వాగతం పలుకుతున్న రైతులు

**జహీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** డిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ పాత పంటల జాతర శనివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని జంగార్‌బౌలి తండాకు చేరుకుంది. తండాకు చేరుకున్న పాత పంటల జాతరను తండా వాసులు, మహిళా సంఘాలు ఆట పాటలతో జాతరను స్వాగతించారు. ఈ సందర్భంగా పాత పంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తండలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిడిఎస్ మహిళా సంఘంబాధ్యులు పూలమ్మ, మొలిగేరి చంద్రమ్మలు మాట్లాడుతూ పాతపంటల సాగుతో భూమికి. ఆహారంతో మనుషులకు మంచి జరుగు తుందన్నారు. పాత పంటలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి రైతులపై ఉందని గుర్తు చేశారు. డిడిఎస్, కెవికె మట్టి పరీక్ష నిపుణులు స్వామి మాట్లాడుతూ రైతులు సజ్జలు, సామ, కొర్ర, తైదజొన్నతొగరి లాంటిపాత పంటలను సేంద్రీయ ఎరువులువినియోగిసూ సాగుచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళాసంఘాలు, జాతరనిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు నిషమ్మ, శాంతమ్మ, జాతర కో- ఆర్డినేటర్ వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, డిడిఎస్‌సిబ్బంది చిన్ననర్సమ్మ, పూలమ్మ, చంద్రమ్మ, చుక్కమ్మ, బాలయ్య, నర్సిములు ప్రహ్లాద్, తండా రైతులు పాల్గొన్నారు.

## ధూళిమిట్ట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సమావేశం

**ధూళిమిట్ట, జనవరి 25, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని హైస్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అకాడమిక్ ఉన్నతి కోసం ఉపాధ్యాయులకు కూడా సహకరిస్తూ కృషి చేయాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం దత్తత తీసుకుని పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేస్తూ ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిఈఎన్ఏ వార్షిక క్రీడా పోటీలు



తెల్లాపూర్‌లో వార్షిక క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జనవరి 25, ప్రభాతవార్త:** తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేందుకు తెల్లాపూర్ పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ వర్గాల నివాసితుల మధ్య ఐక్యత, సామరస్యాన్ని ప్రోత్సాహించే స్ఫూర్తిదాయక ప్రయత్నంలో భాగంగా ప్రతి సంవత్సరం వార్షిక క్రీడా పోటీలును నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ (టిఈఎన్ఏ) ఆధ్వర్యంలో వాలీబాల్, త్రోబాల్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, టెన్నిస్, క్రికెట్ సహా విస్తృత శ్రేణి క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. క్రీడా పోటీలను టిఈఎన్ఏ అధ్యక్షులు ఈశ్వరి గారి రమణ అధ్యక్షత వహించారు. క్రీడా పోటీల్లో తెల్లాపూర్, నల్లగండ్ల, మోకిల్లా, కోకాపేట, మణికొండ ప్రాంతాలకు చెందిన 72కి పైగా కమ్యూనిటీల నుంచి 1500 క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపుం, జనవరి 25, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తారీఖున గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకునే వేడుకల ఏర్పాట్లను శనివారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. వేడుకల ఏర్పాట్లను పురస్కరించుకుని జిహెచ్ఎంసి, శానిటేషన్, ఎంతమాలజి సిబ్బందితో కలిసి కళాశాల పరిసరాలను శుభ్రం చేయించారు. డివిజన్ పరిధిలో జరుగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రదేశాలను కార్పొరేటర్ పర్యటించి పరిశీలించి అవసరమై ఏర్పాట్లకై బాధ్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, రమేష్, చక్రవర్తి పాల్గొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ తీగలు-పట్టించుకోని అధికారులు



:వ్యవసాయ పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

**ఝరాసంగం, జనవరి25, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అన్నదాతలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పంటలను సాగు చేసుకోవాల్సిన దుర్థితి దాపురించింది. పంటలను సాగు చేసుకుంటున్న తరుణంలో ఏ పాటి అలక్ష్యంగా ఉన్న నిండు ప్రాణాలు గాల్లో కలవడం తధ్యమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన ఝరాసంగంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న వ్యవసాయ పొలాల గుండా విద్యుత్ సరఫరా అవుతోంది. వ్యవసాయ పొలాల్లో గల విద్యుత్ స్థంభాల విద్యుత్ తీగలు నేలను తాకేలా వేలాడుతుండటంతో అన్నదాతలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పంటలను సాగు చేసుకుంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయాలని పలు మార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోతోందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను సరిచేసేలా ఆదేశించాలని గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు రైతులు వినతి చేస్తున్నారు.

# ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

**హుస్నాబాద్‌రూరల్, జనవరి25, ప్రభాతవార్త :** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎన్ఎస్‌యూఐ(నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) నాయకులు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లోఎస్ఐ తోటమహేష్‌కు శనివారంరోజున ఫిర్యాదు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రామమందిర ప్రతిష్టాపన సందర్భంగానే భారతదేశానికి నిజ మైన స్వాతంత్ర్యం వచ్చిందని వివాదాస్పదవాఖ్యలు చేయడంస్వాతంత్ర్య సమరయోదులను అవమానపరచే విధంగా ఉన్నాయని, అదేవిధంగా ఆది వాసులను దేశ వ్యతిరేకులు అని వారిని అగౌరవ పరిచారచి మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని ఇలాంటి వాఖ్యలు చేసిన తనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూట నియోజకవర్గ అధ్యక్షులు సనత్‌రెడ్డి, పట్టణఅధ్యక్షులు కూనవిశ్వతేజ, ఉపాధ్యక్షులురాకేష్‌గౌడ్, నిజాం కాళాశాల ఉపాధ్యక్షులు రంజిత్, చిగురుమామిడి ఉపాధ్యక్షులు అజయ్, నాయకులు రమణ, ఆదిత్య, అజయ్, మహేష్, వికాస్, ప్రవీణ్, రాహుల్, అరుణ్, సాయితో పాటు ఉన్నారు.



తోట మహేష్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

## పోలీసుల ఆదేశాలు భేఖాతర్

### సమయపాలన పాటించని హోటల్ యాజమాన్యాలు

**సంగారెడ్డి బ్యూరో జనవరి 25 ప్రభాతవార్త :** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు అటకెక్కాయి. సంగారెడ్డి పరిధిలోని రెస్టారెంట్లు బార్లుకు హోటళ్లకు సమయపాలన నిబంధనలు విధించినప్పటికీ, కొందరు యజమానులు తాము ఆడిందే ఆట, తాము చేసేదే శాసనం అనే రీతిలో వివరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసుల నిబంధనలు ఏమాత్రం పాటించుకోకుండా బహిరంగంగానే నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం విశేషం. సంగారెడ్డి పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల కొన్ని హోటల్ యాజమానులు నిబంధనలు బహిరంగంగా ఉల్లంఘిస్తు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. భోజనాలలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం ఒక ఎత్తు అయితే, సమయపాలన పాటించకపోవడం మరో విశేషం. వినియోగదారులకు అందించే భోజన సదుపాయాలలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. ఈ నెల 6న కంది పరిధిలోని కింగ్స్ 1,కింగ్స్2 హోటళ్లలో జిల్లా ఆహార పరిరక్షణ విభాగం అధికారిని అమృత శ్రీ ఆధ్వర్యంలో అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. వంటకాలలో ఉపయోగించే వస్తువుల నాసిరకం ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలలో కలర్‌ను ఉపయోగించడం పట్ల కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్యూల్ నాలుగు ప్రకారం కింగ్స్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. వంటలలో ఉపయోగించే పదార్థాలను, లభించిన ఆహారంను సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇప్పటికే రెండు ఇంప్లిమెంట్ నోటీసులు జారీ చేశామని ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ తెలిపారు. కింగ్స్ యాజమాన్యంపై శాఖ పారిన చర్యల నిమిత్తం మరియు జరిమానా గురించి జిల్లా అదనపు కలెక్టర్కు ప్రతిపాదన పంపించామని, తదుపరి ఆదేశాల ప్రకారం కంది లోని కింగ్స్ హోటల్ యాజమాన్యంపై చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ విషయమై సంగారెడ్డి రూరల్ సిఐ క్రాంతి కుమార్‌ను వివరణ కోరగా హోటల్ దాబాల నిర్వహణకు రాత్రి 11:30 వరకే సమయం ఉందని, వాటిని అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, ఉపేక్షించే దిలేదని సిఐ క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.

## చౌటకూరులో ఓటర్ల దినోత్సవం ర్యాలీ



చౌటకూరులో ఓటర్ల దినోత్సవ ర్యాలీ దృశ్యం

**చౌటకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో శనివారం ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల సందర్భంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. ఓటును వినియోగించుకుంటే సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని పురవీధుల గుండా నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది.

## ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు 2025-26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు రాష్ట్రఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజి అనంత్‌కిషన్, జిల్లా అధ్యఓఉలు మునిగాల మాణిక్‌ప్రభు, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్ గుప్తలు శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. సంగారెడ్డి డివిజన్‌కు చెందిన వారినే అధ్యక్షులుగా పోటీ చేసేందుకు అర్హులన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వం ఉండి, ఈ పాటికే మండల, జిల్లా, మహాసభలో అధ్యక్షులుగా లేదా కార్యవర్గంలో పని చేసిన వారే పోటీ చేసేందుకు అర్హులుగా నిర్ణయించారు. పోటీ చేసే వారు రిఫండ్ కానివిధంగా 5వేల రూపాయలను డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, ఫిబ్రవరి 9న సంగారెడ్డిలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఉదయం 10 గంటలనుంచి పోటీచేసే వారు తమ నామినేషన్ పత్రాలు పొంది, మధ్యాహ్నం 1గంటలవరకు తమనామినేషన్‌ను అందచేయాల్సి ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలనన తర్వాత తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. 10వ తారీఖున నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరి 12న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితల ప్రకటన చేస్తామన్నారు.

## పాటిల్ కుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అప్పారావు పాటిల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్/న్యాల్‌కల్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మహారెడ్డి వెంకట్‌రెడ్డి సన్నిహితులు జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలంలోని శంశల్లాపూర్‌కు చెందిన అప్పారావు పాటిల్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల అప్పారావు పాటిల్ తిరిగిరాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శనివారం శంశల్లాపూర్‌లోని అప్పారావు పాటిల్ నివాసానికి చేరుకుని అప్పారావు పాటిల్ తనయులు మధు పాటిల్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పారావు పాటిల్ సమాజానికి అందచేసిన సేవలను ఈ సదర్భంగా మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే వెంట న్యాయవాది లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

## పరమ ధార్మికురాలు రాణి అహల్యాబాయి

**చిన్నశంకరంపేట, జనవరి 25, ప్రభాతవార్త:** మహిళా సాధికారతకు నిజమైన ఉదాహరణగా నిలిచిన ఎకైక వ్యక్తి అలల్యాబాయి హోల్కర్ అని బిజెపి మండలాధ్యక్షుడు రాజు అన్నారు. అహల్యాబాయి హోల్కర్ త్రి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలోని బిజెపి మండలాధ్యక్షుడు రాజు, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్‌వెంకటేశం, శివకృష్ణల ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. మారాఠాలను పాలించిన మాల్వా సామ్రాజ్యపు హోల్కర్ రాణి



పారిశుద్ధ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

అహల్యా భాయి అని అన్నార. ఇండోర్ మహేశ్వర్ ప్రాంతాల్లో అనేక హిందూ దేవాలయాలను నిర్మించి ప్రసిద్ధికెక్కారని, అనేక సంఘ సంస్కర్తలు చేసిన వీరవనిత త్యాగం మరువలేనిదన్నారు. కుల, మత బేదాలు లేకుండా అందరినీ సమరసత భావంతో ప్రేమగా చూసిందని, కళలు, సాహిత్యాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలకు ప్రతి చేతికి పని లభించే విధంగా వ్యవసాయం, చేనేత, సైన్యం పరిశ్రమల్లో ఉపాధి కల్పించిన గొప్ప మహిళ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు పాల్గొన్నారు.

## చిత్తారమ్మదేవి జాతర ఉత్సవాలు



చిత్తారమ్మదేవికి పూజలు చేస్తున్న సగర మహిళలు

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణంలో శ్రీశ్రీశ్రీచిత్తారమ్మదేవి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగ కొనసాగుతున్నాయి. స్థానిక సగరసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి శతఘటాభిషేకంతో ప్రారంభమైన జాతర ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారికి నిత్యపూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్చకులు జొన్నోజు నాగరాజుచారి వేదమంత్రోచ్చారణలో మహాచండీహోమం నిర్వహించారు. అనంతరం చిత్తారమ్మదేవికి మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులిచ్చి పూజలు నిర్వహించారు. మహిళలంతా మంగళహారుతులు చేతబూని, పురవీధులగుండా నిర్వహించిన పల్లకిసేవ పలువురిని ఆకట్టుకుంది. అమ్మవారి భజన సంకీర్తనలతోపాటు మహిళల కోలాటాలు ఎంతగానో ఆకర్శించాయి. కాగా ఆదివారం ఉదయం 11గంటలకు అమ్మవారికి శాంతికళ్యాణం, సాయంత్రం సగరసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాలు, ఫలారంబండి, ఘటం ఊరేగింపు నిర్వహించ నున్నారు. సోమవారం దేవాలయం ఆవరణలో అమ్మవారినైవేద్యాన్ని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థుల మానవహారం



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

**వెల్దుర్తి, జనవరి 25, ప్రభాతవార్త:**
జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో తాహశీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌చౌరస్తా వద్ద మానవ హారం ఏర్పాటుచేసి ఓటువిలువపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణనుండి విద్యార్థులు భారీర్యాలీ నిర్వహించారు. హనుమాన్ చౌరస్తా, బస్టాండ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తావరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కృష్ణ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు అవగాహన...**
జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య తెలిపారు. విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించి, నిజమైన పోలింగ్ ఏవిధంగా ఉంటుందో తెలియజేయడం జరిగింది. ప్రతిసంవత్సరం ఇదేరోజు అనగా జనవరి 25వ తారీఖున జాతీయ ఓటర్లదినోత్సవం నిర్వహించుకుంటామని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించేవిధంగా ఎన్నికల కమిషన్ సంవత్సరం నిర్వహిస్తుందని తెలిపారు. 18సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తి ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## ఆదర్శ పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం

**కోహెడ, జనవరి 25, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని శ్రీఆదర్శ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శనివారం జాతీయ ఓటరుదినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశోద శైలజ, కరస్పాండెంట్ ఆశోద అంయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో నమూనాపోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేయించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు,సిబ్బందిగా కొంతమందిని నియమించడంతోపాటు నామూనా ఓటింగ్ పత్రాలు తయారుచేసి మిగతా విద్యార్థులతో ఓటును వేయించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించడంతో పాటు ఓటు హక్కు విలువలు తెలియజేసేందుకే ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతోపాటు తదితరులు ఉన్నారు.

## గీత కార్మికులకు రక్షణ సేఫ్టీ మోగులు

**సిద్ధిపేట అర్బన్, జనవరి 25, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికులకు అందిస్తున్న సేఫ్టీ మోగులు వారికి రక్షణకవచంగా ఉపయోగపడతాయని సేఫ్టీ మోగుల ట్రైనర్లు జాగిరి అంజిగౌడ్, పొన్నం వెంకటేష్‌గౌడ్, తోడేటి జితేందర్‌గౌడ్, నర్సింహులు గౌడ్‌లు అన్నారు. శనివారం సిద్ధిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లిలో గల ఎల్లమ్మతాటివనంలో గీతకార్మికులకు సేఫ్టీ మోగులు అందజేసి వాటిని ఎలా వినియోగించుకోవాలి అని అవగాహన కల్పించారు. సేఫ్టీ మోగులను ప్రతి గీతకార్మికుడు వాడుకోవాలని సూచించారు. ఈమోగులు వారికి అందించేందుకు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజగోపాల్‌పేట, నర్మేట, రాఘవాపూర్, జక్కాపూర్, చింతమడక, వెల్కటూర్ గ్రామాల గీత కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ



టేక్మాల్‌లో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జనవరి 24, ప్రభాతవార్త:**
మండలకేంద్రం టేక్మాల్‌లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15వ ఓటర్లదినోత్సవం సందర్భంగా తహసీల్దార్ తులసిరాం ఆధ్వర్యంలో అధికారులు ఉపాధ్యాయులు, పలుపార్టీల నాయకులు, విద్యార్థులు ర్యాలీలో ఓటు హక్కుపై ప్లకార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు ఓటు యుజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ తులసిరాం మాట్లాడుతూ, 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, వచ్చే ఎన్నికల్లో సమర్థ నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటుహక్కు ఎంతగానో ఉపయోగపడుతుందని తాసిల్దార్ తులసిరాం తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఆర్ఐ సాయిశ్రీకాంత్, ఏఎస్పై తుక్కయ్య, ఎంపివో రియాజ్ ఉద్దిన్ మండల పలు పార్టీల నాయకులు అధికారులు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధం

-భారతరాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు ఓటు హక్కు
-18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి
-నర్సాపూర్ ఆర్డీవో మహీపాల్‌రెడ్డి



జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
భారతరాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు ఓటు హక్కు అని ఈ ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని పేర్కొంటూ 18సంవత్సరాలు నిండిన యువతీయువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మహీపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో 15వ జాతీయ ఓటర్లదినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహీపాల్‌రెడ్డి, మండల తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఎస్ఐ లింగంలు పాల్గొన్నారు. అధికారుల ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల మైదానంలో విద్యార్థులతో అధికారులు కలిసి భారీర్యాలీని ఆర్డీవో మహీపాల్‌రెడ్డి జెండా ఊపి ఓటర్‌దినోత్సవర్యాలీని ప్రారంభించారు. ఈర్యాలీ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి ఓటరుగా నమోదు చేసుకోవాలని. ఓటు హక్కు వజ్రాయుధమని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18సంవత్సరాలనిండిన యువతీయువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కులము, మతము, ప్రాంతము, లింగము, జాతి, భాష అనే భేదభావంలేకుండా భారతపౌరులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. మీరు వేసే ఒక్క ఓటుతో ఐదుసంవత్సరాలు దేశరాజకీయాలను, భవిష్యత్తును శాసించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషసాయిచారి, ఎల్లంకి కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌కుమార్, వివిధశాఖల అధికారులు,కళాశాలల విద్యార్థులు, ఆర్డీవో, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాలసిబ్బంది పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయఆవరణలో ముగ్గులపోటీలు**
జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా శనివారం నర్సాపూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్‌వో సూపర్‌వైజర్‌లకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ముగ్గులపోటీలను నర్సాపూర్ ఆర్డీవో మహీపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌లు సందర్శించారు. పోటీల్లో విజేతలైనవారికి బహుమతులను అందజేశారు.

## భారత రాజ్యాంగం ద్వారానే సమాన హక్కులు

-ఆర్డీవో రాంమ్మూర్తి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:**
భారతరాజ్యాంగం ద్వారానే దేశంలో మహిళలు, పురుషులకు సమాన హక్కులు కలిగి ఉన్నాయని హుస్నాబాద్ ఆర్డీవో రాంమ్మూర్తి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులతో రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈనేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆర్డీవో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. దేశంలో రాజ్యాంగం అమలులో ఉన్నం దునే 18సంవత్సరాలునిండిన స్త్రీపురుషులకు ఓటుహక్కు సాధ్యమైంద న్నారు. ఓటుహక్కుకు పేద, ధనిక అనేతేడా రాజ్యాంగంలో లేదని అన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు తీసుకోవ డంతోపాటు దానిని వినియోగించుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఓటుహక్కు పొందిన కొంతమందికి ఓటర్ ఐడికార్డులు పంపిణీ చేశారు. తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, ఎస్ఐ తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం

-తహసీల్దార్ గఫార్‌మియా



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 25 ప్రభాతవార్త:**
15వ జాతీయ ఓటర్లదినోత్సవ సందర్భంగా మండలకేంద్రం కొల్చారంలో శనివారం తహసీల్దార్ గఫార్‌మియా ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌నుండి మొదలైన ర్యాలీ కొల్చారం గ్రామంలోని పురవీధులగుండా ఓటుహక్కు విలువను పాఠశాల, కళాశాల విద్యార్థులు తెలియజేస్తూ కొనసాగింది. అనంతరం కొల్చారం గ్రామ పంచాయతీ ముందు ఓటరు ప్రతిజ్ఞచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం అన్నారు. ఈసందర్భంగా కొల్చారం తహసీల్దార్ గఫార్ మియా మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువత కచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధవర్గాలకుచెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటువేయాలని తెలిపారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణరావు, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూసిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దామరచెరువులో వాలీబాల్ పోటీలు ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త:**
రామాయంపేటమండలం దామరచెరువు గ్రామంలో వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభించడం జరిగింది. గ్రామానికిచెందిన యువకుడు పిట్ల నరేష్ ఆధ్వర్యంలో ఈపోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఏడు జట్లసభ్యులు పేర్లు నమోదుచేసుకొని మొదటిరోజు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం పిట్ల నరేష్ మాట్లాడుతూ నేటి సాంకేతిక సమాజంలో క్రీడలను మర్చిపోయే ప్రమాదం ఉందని, క్రీడలవల్ల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం కలిసి ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. గ్రామీణక్రీడలను ప్రోత్సహించడానికి తనవంతు ఎల్లప్పుడు కృషిచేస్తానని అన్నారు. ఈపోటీలనిర్వహణ, విజయంవంతంకోసం క్రీడాకారులు, యువకులు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయిన గిరిజన విద్యార్థి

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలానికి చెందిన గిరిజనవిద్యార్థి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయి, పలువురి ప్రశంసలందుకున్నారు. మండలపరిధిలోని కాట్రియాలతండాకుచెందిన గిరిజనవిద్యార్థి జవహర్‌లాల్‌నాయక్ రెండు ప్రభుత్వ ఉద్యోగాకలు ఎంపికయ్యారు. ఇటీవల ప్రకటించిన సెంట్రల్ వాటర్ కమిషనల్‌లో జూనియర్ ఇంజనీర్‌గా సెలెక్ట్‌కాగా, శుక్రవారం టిఎస్పీఎస్సి ప్రకటించిన నీటిపారుదలశాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం పొందారు. తమతండాకుచెందిన యువకుడు రెండు ప్రభుత్వం ఉద్యోగాలు సాధించడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తంచేశారు.



రాజయ్యగుప్త విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

## ఎన్‌సి.రాజయ్యగుప్త విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**గజ్వేల్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:**
గజ్వేల్ మాజీ ఎంపిపి స్వర్గీయ ఎన్‌సి.రాజయ్యగుప్త విగ్రహ ఏర్పాటుకు శనివారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ప్రధానరోడ్డుపై కొబ్బరికాయకొట్టి భూమిపూజచేశారు.

ఈసందర్భంగా పురోహి తులు రాజశేఖరశర్మ, నందబాలశర్మ, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు మాట్లాడుతూ గజ్వేల్ పేరును నలుదిశలా వ్యాపింపజేయడానికి ఎన్‌సి. రాజయ్య చేసిన కృషి మరువలేనిదని, వారిని గజ్వేల్‌ప్రాంతం ఎప్పటికీ మరు వదని అన్నారు. గజ్వేల్ సర్పంచ్‌గా, మండల ఎంపిపిగా వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం, ఎన్‌సి. రాజయ్య అభిమానులు, కుటుంబసభ్యులు, వివిధసంఘాల నాయకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

**సిర్గాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 4సంక్షేమ పథకాలు (కొత్త రేషన్‌కార్డుల జారీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇల్లు) పథకాలను మండలపరిధిలోని గైరాన్‌తండాలో ఈనెల 28న ప్రారంభించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి మన్సూర్‌నాయక్ తెలిపారు. సంక్షేమ పథకాలు మంజూరు అయిన లబ్దిదారులు సమావేశానికి చేరుకుని పథకాలను అందుకోవాలని మన్సూర్‌నాయక్ సూచించారు.

# పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

-జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి
-ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తాం
-కాంగ్రెస్‌పార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
గ్రామసభలద్వారా పలుసంక్షేమపథకాలకు లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, గ్రామసభల జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొంటూ దేశచరిత్రలో ఇచ్చినమాటకు కట్టుబడి ఉండి ఆరుగ్యారంటీల పథకాలను అమలుచేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కిందని కాంగ్రెస్‌పార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో విలేకరులసమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినహామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రతిహామీని నెరవేరుస్తుందని అన్నారు. దావోస్‌లో తెలంగాణలో 1,78వేలకోట్ల పైచిలుకుతో తెలంగాణాకు రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారన్నారు. కొత్త ఒప్పందాలతో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించడంజరుగుతుందని ఆంజనేయులుగౌడ్ అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం రాబోయేరోజుల్లో ఇంకా పేదలకు సంక్షేమ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. ఈమేరకుప్రజాపాలన గ్రామసభలు పూర్తిగా విజయవంతంమయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, మైనార్టీ నాయకులు హబీబ్‌ఖాన్, నర్సాపూర్ మండల ఓబిసిసెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, నర్సాపూర్‌మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సగరసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణరాష్ట్ర సగరసంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 25, ప్రభాతవార్త:**
రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో పోటీచేసే జిల్లాలోని సగరుల గెలుపుకోసం కృషి చేస్తామని మెదక్‌జిల్లా సగరసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్‌సగర అన్నారు. శనివారం రామాయంపేట మండలకేంద్రంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర సగరసంఘం 2025 నూతనసంవత్సర క్యాలెండర్‌ను స్థానిక సంఘసభ్యులతో కలిసి నగేష్‌సగర ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లావ్యాప్తంగా సగరులు ఉండే ప్రతి గ్రామగ్రామానా తిరిగి సగరులను చైతన్యపరుస్తామన్నారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో వార్డుమెంబర్, ఉపసర్పంచ్, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, ఎంపిపి పదవులకుగాను అన్నిగ్రామాలలో సగరులు పోటీలో ఉండాలని పిలుపునిచ్చారు. సగరసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్‌సగర నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు సందిల సాయిలుసగరలతో కలిసి అన్నిగ్రామాల్లో పోటీచేసే సగరులను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా అన్ని రాజకీయపార్టీలు సగరులకు ఆయాస్థానాల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. లేదంటే సగరులను విస్మరించే ఏ రాజకీయపార్టీనైనా ఓడించడానికి సగరులంతా ఏకం అవుతారని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సగరసంఘం రాష్ట్ర సంయుక్తకార్యదర్శి మర్కు దత్తాద్రి సగర, జిల్లా ఉపాధ్యక్షులు దోమకొండ చిన్నసిద్ధరాములుసగర, సంయుక్త కార్యదర్శి మర్కు బాలరాజ్‌సగర, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారపు యాదగిరిసగర, పట్టణ సగరసంఘం రెండుబెడల అధ్యక్షులు మర్కు భూపాల్‌సగర, మర్కు భూమయ్యసగర, సంఘసభ్యులు మర్కు గంగారాంసగర, మర్కు శ్రీరంగంసగర, దేశాయిపేట నగేష్‌సగర, దేశాయిపేట రమేస్‌సగర, దోమకొండ శ్రీనివాస్‌సగర, దోమకొండ వెంకటేష్‌సగర, దోమకొండ చీమకండ్ల శ్రీనివాస్‌సగర, మర్కు కిష్టయ్య సగర, రామారపు ముత్యాలుసగర, మెక్కొండ యేసుపాల్‌సగర, దోమకొండ విజయ్‌సగర, మర్కు సిద్దరాములుసగర, మర్కు శ్యామ్ సగరలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ములుగు జెడ్‌పిహెచ్‌ఎస్‌లో మాక్ పోలింగ్




పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

**ములుగు, జనవరి 25 (ప్రభాతవార్త):**
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రమైన ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, అమర్నాథ్‌రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శైలజ, పద్మల మార్గదర్శకంలో నిర్వహించిన ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. నమూనా బ్యాలెట్ పేపర్లు ముద్రించి పాఠశాల ప్రతినిధిని మరియు తరగతుల ప్రతినిధులకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులందరూ పాలుపంచుకొని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులను, చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యుడు లయన్ గోలి సంతోష్ ఆర్థిక సహాయాన్ని అందజేయగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధిక్షేత్ర సహాయుడి సస్పెన్షన్

**సిర్గాపూర్, జనవరి 25, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఖాజపూర్ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహ్మద్ గౌస్‌ను సస్పెన్షన్ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి మన్సూర్‌నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏఎస్ఐ డిఎస్.రాజుకు ఎస్ఐగా పదోన్నతి




ఎస్పీ రూపేష్ ఆధ్వర్యంలో ఎస్ఐగా పదోన్నతి పొందుతున్న రాజు

**గుమ్మడిదల, జనవరి 25, ప్రభాతవార్త:**
గుమ్మడిదలలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డిఎస్.రాజు ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈసందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.రూపేష్ చేతులమీదుగా రాజు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనకు మండల ప్రజలు, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్



కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ చైర్మన్ టిపిఆర్

**అమీన్‌పూర్, జనవరి 25 ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపల్‌పరిధిలోని భవానిపురం వెంకటరమణకాలనీలో సహాగర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.